నేడు సమనసలో వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నేడు సోమవారం స్థానిక మండల పరిధిలోని సమనస గ్రామంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు మధ్యాహ్నం రెండు గంటల నుండి నిర్వహించనున్నట్లుజిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జెసి టి.నిశాంతి హాజరుకానున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలన్నారు. వినియోగదారుల హక్కులు బాధ్యతల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురి ప్రసంగాలు ఉంటాయన్నారు. అనంతరం జిల్లా స్థాయి విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ధన్యవాద తీర్మానాలు ఉంటాయన్నారు.

ఉపాధికి లేదు హామీ

- జిల్లాలో రూ. 6.14 కోట్ల ఉపాధి నిధుల పెండింగ్
- ఉపాధి హామీ చట్టంలో చోటుచేసుకోనున్న మార్పులు
- రాష్ట్రం వాటాతో నిధుల కేటాయింపు ఇబ్బందికరమే
- 'ఉపాధి హామీ' నిర్వీర్యానికి కుట్ర

ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - రాజోలు

ఉపాధి కూలీల ఆవేదన అంతా ఇంతా కాదు.. పనిచేసినా కూలి డబ్బులందక లబోదిబోమంటున్నారు.. జాబ్ కార్డు పట్టుకుని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. మరో వైపు ఉపాధి పనులు పెండింగ్ పడ్డాయి. ఎందుకంటే ఒకటా రెండా ఏకంగా మూడు నెలలుగా ఉపాధి నిధులు పెండింగ్‌లో పడ్డాయి.. రూ.కోట్ల నిధులకు ఎదురుచూపులు తప్పడంలేదు. ఉపాధి చట్టం పేరు చెబితే అటు కూలీలు ఆసక్తి చూపడం లేదు.. ఇటు అధికారులు ఆ సంగతే మర్చి పోయారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.. జిల్లాలో రూ. 6.14 కోట్లు పెండింగ్ ఉన్నట్టు సమాచారం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. మహాత్మాగాంధీ పేరుకు బదులు వీబీజి రామ్‌జీని చేర్చడం ఒక అంశమైతే.. ఇంకా ఉపాధి హామీ చట్టంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకోబోతున్నాయోనన్న చర్చ సర్వత్రా నెలకొంది. రెండు దశాబ్దాల క్రితం నాటి యుపిఎ ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చింది. మార్పులు జరిగితే కొన్ని ప్రతికూలతలు, మ రికొన్ని అనుకూలతలు ఉండనున్నట్లు తెలుస్తోంది. చట్టాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధించాలన్న డిమాండ్ ఓవైపు ఉం డగా, మార్పుల తరువాత ఉన్న పనులు నీరుగారే ప్రమాదముందన్న చర్చ సాగుతోంది. ప్ర స్తుతం కేంద్ర ప్రభుత్వమే పూర్తి స్థాయి నిధులు కేటాయించే ఈ చట్టంలో ఇప్పుడు కేంద్రం, రాష్ట్ర వాటాలు ఉండాలని నిర్ణయించుకుండటంతో నిధుల కొరతతో ముందుకు సాగుతుందా? అన్న అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ప్రస్తుతం చేపట్టే పనుల్లో చాలావరకు నిర్మాణాత్మకమైన పనులు లేకపోవడంతో కొత్తగా వచ్చే మార్పులలో నిర్మాణాత్మకమైన పనులు ఎక్కువగా చేయించాలన్న ఆలోచన చేస్తున్నారు.

చెల్లించాల్సిన బకాయిలు

జిల్లా ఉపాధి కూలీలకు ప్రభుత్వం రూ.6.14 కోట్ల మేర వేతన బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 15 వరకు 45.65 లక్షల మంది కూలీల పనిదినాలకు సంబంధించి ప్రభుత్వం రూ.135.95 కోట్ల బకాయిలను చెల్లించాల్సి ఉంది. ఏప్రిల్ నెల నుంచి జూలై 20 వరకు రూ.129.81 కోట్లను ఉపాధి కూలీలకు ప్రభుత్వం జమ చేసింది. ఇక పెండింగ్లో 1.99 లక్షల పనిదినాలకు సంబంధించి రూ.6.14 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం అమౌంట్ జూలై 21 నుంచి డిసెంబరు 15 వరకు జరిగిన వివిధ రకాల ఉపాధి పనులకు సంబంధించిన పెండింగ్ అమౌంట్ అధికారులు భావిస్తున్నారు. జిల్లా పరిధిలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు 8488 పనులు చేసినట్టు అధికారులు చెబుతున్నారు.

125 రోజుల పనిదినాలు

ఉపాధి హామీ చట్టానికి ఇప్పటివరకు మొత్తం కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయిస్తోంది. ఇప్పుడు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటా భరించాలని తెస్తున్న నిబంధనలు ఉపాధి హామీ చట్టం అమలుకు ప్రతిబంధకాలుగా మారనున్నాయి. రాష్ట్రాలు అంతమొత్తం భరించి 'ఉపాధి హామీ'ని ఇదివరకు తరహాలో కొనసాగిస్తుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చేపడుతున్న పనుల్లోనూ మార్పులు చేర్పులు జరుగనున్నాయి. ప్రస్తుతం 100 రోజుల పని దినాలే చేస్తున్నారు. జాబ్‌కార్డులో నలుగురు వ్యక్తులుంటే ఒక్కొక్కరు ఏడాదికి 25 రోజులు, ఇద్దరు ఉంటే 50 రోజులు పాటు పనిచేసుకునే అవకాశం ఉంది. కొత్త చట్టంలో 125 రోజులకు పెంచారు. కూలీల వేతనాలను 15 రోజుల గడువు లోగా చెల్లిస్తుండగా దాన్ని వారానికి కుదించారు. అంటే చేసిన పనికి ఉపాధి కూలీకి వారంలోగా చెల్లించాలి. వ్యవసాయ సీజన్లో 60 రోజుల పాటు పని కల్పించడం నిలిపివేయాలని ప్రతిపాదించడం కొంత కలవర పాటుకు గురిచేస్తోంది. పథకం కింద అయ్యే ఖర్చులో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు భరిస్తుండగా, కొత్త ప్రతిపాదిత బిల్లులో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించాలనే నిబంధన విధించడంతో ఆర్థిక భారంతో రాష్ట్రంలో చేపట్టే పనులు తగ్గుతాయనే ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి.

నిధుల్లో కోతతో రాష్ట్రాలకు భారం

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఓ పథకం ప్రకారం కుట్రలు చేస్తూ పేద రైతు, కూలీలకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఈ చట్టాన్ని బలహీనం చేసేలా సవరణ తీసుకు రావడం పేదల హక్కులపై దాడి చేయడమే. మహాత్మా గాంధీ పేరు పూర్తిగా తొలగించి పూజ్య బాపూజీగా మార్చడం గాంధీజీని అవమానించడమే. ఈ సవరణ బిల్లు పేదల జీవనాధార స్తంభాన్ని ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా ఉంది. 100 రోజుల ఉపాధి హామీకి భరోసా లేకుండా చేయడం కాకుండా కేంద్రం నుంచి ఇవ్వాల్సినదిల్లో కోతలు పెడుతూ రాష్ట్రాలకు భారం మారుతోంది.

-కారెం వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కన్వీనర్

విద్యార్థుల సమస్యలపై గ్రీవెన్స్ సెల్

విద్యార్థుల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మంత్రి సుభాష్ ఆదివారం ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. పట్టణంలో గల కృత్తివెంటి పేర్రాజు పంతులు గ్రీవెన్స్ సెల్ కు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ విద్యా సంబంధిత సమస్యలు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ వసతులు, ఉద్యోగ అవకాశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్లో తాగునీటి సమస్యలు, బస్సు సౌకర్యం తదితర అంశాలపై పలు వినతులు మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రతి సమస్యను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలోమంత్రి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర అభివద్ధికి మూలాధారమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. అవసరమైన చోట విధానపరమైన మార్పులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థుల ఒత్తిడిని జయించి, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యను ప్రోత్సహిస్తూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 123 మంది విద్యార్థులను దత్తత తీసుకొని చదివిస్తున్నామని అన్నారు. వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్కరు చదువుకు దూరం అవ్వకూడదనే ఉద్దేశంతో విద్యకు సంబంధించి ఏ సమస్య ఉన్న తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు సీడాప్ ద్వారా ఉచిత వసతి భోజనం కల్పించి శిక్షణ ఇస్తామని జెడిఎం కిరణ్ మంత్రికి తెలియజేశారు. ఈ అవకాశాన్ని అమలాపురం, కాకినాడ, రాజమండ్రి, సామర్లకోట, ముమ్మిడివరం ప్రాంతాల వారు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, ఎపిఎస్ ఆర్‌టిసి డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.రామకృష్ణ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, విద్యాశాఖ అధికారులు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించిన మంత్రి సుభాష్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు యథావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు జిల్లాస్థాయిలో ఈ నెల 22న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం యథావిధిగా నిర్వహివస్తారని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాస్థాయి అధికారులు ఉదయం 10 నుంచి 1 గంట వరకు నిర్వహిస్తామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువచేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా సత్వర సేవలను అందిస్తోందన్నారు. నేడు యథా ప్రకారం అన్ని స్థాయిల్లో కూడా ప్రజా ఫిర్యాదుల వేదిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాల యాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించ వచ్చునని అన్నారు. అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం meekosam. ap.gov.in అందుబాటులో ఉంచిందన్నారు. అదేవిధంగా ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 టోల్ ఫ్రీ సంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, నమయానుకూలంగా పరిష్కారమవుతాయన్నారు. ఈ అవకాశాన్ని అర్జీ దా రులు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగిం చుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అత్యంత చేరువుగా సుపరిపాలన అందించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్, మున్సిపల్, జిల్లా స్థాయిలలో నిర్వహిస్తున్నామని అన్నా

పల్స్ పోలియో విజయవంతం

చిన్నారికి పోలియోచుక్కలు వేస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో ఆదివారం పల్స్ పోలియో విజయవంతమైంది. ఈ సందర్భంగా 0 నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియోచుక్కులు వేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమలాపురం: స్థానిక పట్టణ పరిధిలోని ఈడబ్ల్యూఎస్ కాలనీ నందు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నా రులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిం చాల్సిందిగా రాష్ట్ర ప్రభు త్వం పోలియో కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని వాటిని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా తల్లిదండ్రుల ను ఆయన కోరారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ దుర్గారావు దొర, స్థానిక తహశీల్దార్ దివాకర్, ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు మండలం గుమ్మిలేరులో పోలియో కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ శ్రీకర్

ఆలమూరు: మండలంలోని గుమ్మిలేరులో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు, సొసైటీ చైర్మన్ ఈదల వీర్రాజు, ఎంపిడిఒ ఎ.రాజు విచ్చేసి ఆదివారం ముందుగా ప్రారంభించారు. కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ గుమ్మిలేరులో వాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొని పలువురి బాలలకు వ్యాక్సిన్ వేసి, రికార్డులు పరిశీలించారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు ఆస్కారం ఇవ్వకుండా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని పెదపల్ల, చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ డి.సాయి కిషోర్, డాక్టర్ ఎన్.లక్ష్మీ స్నేహలత తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్, విఆర్ఒ ఎస్.వినాయకుడు, హెల్త్ విస్తరణ అధికారి జ్యోతికుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** పోలియో రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు వైద్య సిబ్బంది అహర్నిశలు పాటు పడాలని ఎంపిడిఒ బికెఎస్-ఎస్.వెంకట్‌రామన్ అన్నారు. బొబ్బర్లంక హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల పంపిణీ కేంద్రాన్ని ఎంపిడిఒ సందర్శించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో 17 గ్రామాలలో మొత్తం 3500 మంది 0 నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని ఎంపిడిఒ తెలిపారు. ఆత్రేయపురం పిహెచ్‌సిలో గ్రామ సర్పంచ్ గడ్డం సుధ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. **రామచంద్రపురం:** రామచంద్రపురంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో మంత్రి సుభాష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో 38,267 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమం లో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఐసిడిఎస్ సిడిపిఒ వరహాలక్ష్మి, డాక్టర్ సుధీర్, కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా పావని, గొల్లపల్లి కృష్ణ, బిక్కి రవీంద్ర, అల్లం శ్రీనివాస్, కూటమి పార్టీ నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రత్న సుధా ఇటుక బట్టీల వద్దకు వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. **ఐ.పోలవరం :** వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాలు వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మురమళ్ళలో గ్రామ పంచాయతీ వద్ద ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వైద్య సిబ్బంది సమక్షంలో ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు వేశారు. పాతఇంజరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న చెక్ పోస్టు వద్ద పల్స్ పోలియో శిబిరాన్ని మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానంద, ఉప సర్పంచ్ పేరాబత్తుల వెంకటరమణ

ఆత్రేయపురం పిహెచ్‌సిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ సుధ

వైద్యసిబ్బంది సమక్షంలో పిల్లలకు పోలియోచుక్కలు వేశారు. కార్యక్రమంలో కాశి వెంకటరమణ, ఎఎన్ఎంలు భవాని, వెంకటలక్ష్మి, అనంతలక్ష్మి,రాజి ఆశావర్కస్ మణిఝాన్సీ, జానికి, భూలక్ష్మి, అంగన్‌వాడీలు పద్మావతి, అంజలీదేవి, ప్రతి పంచాయతీ వద్ద సర్పంచ్‌లు పాల్గొన్నారు. **అమలాపురంరూరల్:** బండారులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ గౌతమి డాక్టర్ అమృత ల ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ పెనుమల సునీత ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ గౌతమి, వైద్యులు అమత, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. గున్నేపల్లి అగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రారావు ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి శ్రీరామ్ మూర్తి, విత్తనాల ప్రసాద్, కుడిపూడి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. కామనగరువు గ్రామ పంచాయతీలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో సర్పంచ్ నక్కా అరుణ కుమారి, చంద్రశేఖర్ పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆర్ఎస్ఎస్ సూరపరాజు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పేరూరు సచివాలయం- 3 పరిధిలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్ నందు పల్స్ పోలియోకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ పాల్గొన్నారు. ఆమె వెంట మాజీ ఎంపిటిసి దాసరి డేవిడ్, పేరూరు మంగలి యువ నాయకులు పడుచూరి చిన్న తదితరులు ఉన్నారు. **కపిలేశ్వరపురం**: మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో 99.8 శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు.. అంగర పిహెచ్‌సి పరిధిలో 1570 మంది చిన్నారులు లక్ష్యం కాగా నూరు శాతం మందికి పోలియో చుక్కలు వేసి పూర్తి చేసినట్లు వైద్యాధికారిని డాక్టర్ రత్నకుమార్ తెలిపారు. వాకతిప్ప పిహెచ్‌సి పరిధిలో నూరు శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారి రాకేష్‌చౌదరి తెలిపారు. అచ్యుతాపురం పిహెచ్‌సి పరిధిలో 1275 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామనిడాక్టర్ రత్నకుమారి తెలిపారు. కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యాధి కారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశాలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** మండలంలోని ఉప్పలగుప్తం, భీమనపల్లి, ఎస్.యానాం పిహెచ్‌సి పరిధిలో

నగరంలో పిల్లలకు పోలియో డ్రాప్స్ వేస్తున్న సర్పంచ్ జాలెం రమణకుమారి

పల్స్ పోలియో కార్యక్రమం విజయవం తమైంది. ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైద్యాధికారులు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమాన్ని డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు దొర పర్యవేక్షించారు. **మామిడికుదురు:** నగరం పంచాయతీలో పిల్లలకు పోలియో డ్రాప్ వేసి పల్స్ పోలియో కార్యమ్రాన్నినగరం సర్పంచ్ జాలం రమణకుమారి ప్రారంభించారు. నగరం, లూటుకుర్రు పిహెచ్‌సిల పరిధిలో 43 కేంద్రాలలో 98 శాతం పిల్లలకు ఆదివారం పోలియో చుక్కలు వేశారు. రెండు పిహెచ్ పరిధిలో 5,905 మందికి 5,782 మందికి పోలియో చుక్కలు వేశామని వైద్యాధికారులు డాక్టర్ జాన్‌లెవీ, డాక్టర్ కె.సత్యవతి తెలిపారు. **రావులపాలెం:** గోపాలపురం లో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, అధికారి నాగు, మైగాపుల గురయ్యానాయుడు పాల్గొని పిల్లలకు పోలియోచుక్కలు వేశారు.. పొడగట్లపల్లి లో సత్రం చైర్మన్ గోపిశెట్టి సత్తిపండు తదితరులు పోలియోచుక్కలు వేసారు. ఊబలంక పిహెచ్‌సి పరిధిలో 3776 మంది చిన్నారులు లక్ష్యం కాగా 3525 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 93.3 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు వైద్యులు తెలిపారు.కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, సిబ్బ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఆకుల రామకృష్ణ

కార్టూ'నిజం'



ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

రామచంద్రపురంలో వైసిపి కార్యాలయంలో జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.

అమలాపురం: స్థానిక హైస్కూల్ సెంటర్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అమలాపురం ఏరియా ఆసుపత్రిలో రక్తదానం నిర్వహించారు. మాజీ ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణరావు, అమలాపురం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టణ వైసిపి కార్యాలయంలో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్, ఎంపిపి అంబటి భవాని, ఎల్లమెల్లి సతీష్ కుమారి, వాసంశెట్టి శ్యామ్, పెట్ట శ్రీనివాస్, నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కె. గంగవరం మండలంలో జరిగిదన వేడుకల్లో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ వద్ద మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ నేలపూడి లావణ్య కుమార్ రాజా, ఎంపిపి



అమలాపురం మండలంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న రమణారావు

తోరాటి లక్ష్మణరావు, జడ్‌పిటిసి తోరాటి సీతామహలక్ష్మి రాంబాబు, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, సర్పంచ్ గుణ్ణం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. వృద్ధులను ఘనంగా సత్కరించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. **ఆత్రేయపురం:** ఆత్రేయపురం చిలువూరి రామకృష్ణం రాజు ఇంటి వద్ద జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహి ంచా రు. వృద్ధులు, వికలాంగులకు ఫ్రూట్స్ పంచిపెట్టారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** అంగర వైసిపి కార్యాలయం, కపిలేశ్వరపురం బస్టాండ్ సెంటర్లో వైఎస్.జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కపిలేశ్వరపురం కట్టా మురళి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు తనయుడు తోట పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** భీమనపల్లిలో రాష్ట్ర వైసిపి గ్రీవెన్స్ సెల్ విభాగం సంయుక్త కార్యదర్శి మానే శ్రీను ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పాల్గొన్నారు. వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో గొల్లవిల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు. ఉప్పలగుప్తంలో వైసిపి నాయకుడు మోటూరి సత్యం కాపు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, నియోజకవర్గ వైసిపి నాయకుడు కుంచే రమణారావు తదితరులు పాల్గొన్నారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. **మామిడికుదురు:** మండల శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్, అప్పనపల్లిలో మండలశాఖ అధ్యక్షుడు కొమ్ముల

భీమనపల్లి రక్తదాన శిబిరంలో పాల్గొన్న కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్

రాముల ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మామిడి కుదురులో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేయగా, అప్పనపల్లిలో మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరి దేవి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మొగలి కుదురులో శ్రీ సత్యసాయి భరోసా దేనజనోద్ధరణ కేంద్రం లో నియోజకవర్గ కన్వీనర్ గన్నవరపు శ్రీనివాసరావు పేదలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. వైసిపి శ్రేణులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** వైసిపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్‌కుమార్, పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు పితాని బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకరరావు, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమాం తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** ఇమ్మిడివరపుపాడు, కరక్కాయ పేట, భూపయ్య అగ్రహారం ఆశ్రమాల్లో వైసిపి సీనియర్ నాయకులు గుడ్‌సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు అధ్వర్యంలో నిర్వహించారు.

నేరాలు ఘోరాలు

కొట్లాటపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలో ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాటపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన దుర్గాదాస్ అతని అనుచరులు మండలంలోని ఎకె.మల్లవరం గ్రామంలో వరి కోత మిషన్‌పై పనిచేయడానికి వచ్చి నివాసం ఉంటున్నారు. గత రాత్రి శనివారం దుర్గాదాస్, అతని అనుచరులు కెనాల్ పక్కన రేకుల షెడ్డులో ఉంటున్న ఉత్తరప్రదేశ్ చెందిన ధీరజ్, అతని అనుచరులపై కర్రలు, ఇనుప రాడ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ ఎన్.రామకృష్ణ పరిశీలించారు. ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చొల్లంగి పేటలో తనిఖీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని చొల్లంగిపేట పంచాయతీ కొబ్బరి చెట్టుపేటలో కాకినాడ రూరల్ సిఐ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీలు చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి అపరిచితుల సంచారం, వాహనాల రికార్డులను పరిశీలించారు. క్రొత్త అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి నమోదు చేశారు. కాలనీ ప్రజలకు అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలలో రికార్డు లేని 11 మోటార్ సైకిళ్లను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. ఈ తనిఖీల్లో వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి రాహుల్ మీనా

చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం

చోరీల పాల్పడిన ముగ్గురు నిందితులను వేర్వేరు చోట్ల పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వివరాలను ఎస్పి రాహుల్ మీనా ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవివరాలను వెల్లడించారు. అమలాపురం టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న గృహదోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఒంటరి మహిళ ఇంట్లో బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి సుమారు రూ.25లక్షల విలువైన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. చల్లావారి వీధి, భూపయ్య అగ్రహారం, అమలాపురం నివాసి టాటా ఉషా రమణి గత మే నెలలో కుమార్తెల వద్దకు హైదరాబాద్ వెళ్లింది. ఆమె ఇంట్లో దొంగతనం జరిగినట్లు పొరుగువారు తెలియజేశారు. ఇంటిని పరిశీలించగా బంగారు, వెండి ఆభరణాలు చోరీ అయ్యాయని గుర్తించారు. ఈ మేరకు అమలాపురం టౌన్ పిఎస్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు కొంకాపల్లి గ్రామానికి చెందిన పతివాడ లోవరాజును అమలాపురం చిందాడగరువు బైపాస్ రోడ్ వద్ద శనివారం అరెస్ట్ చేశారు. రాత్రివేళ ఇళ్ల తాళాలను, గేట్లు, ఇనుప సేఫ్‌లను ఇనుపరాడ్, స్క్రూడ్రైవర్‌తో పగలకొట్టి నిందితుడు చోరీలకు పాల్పడేవాడు. అతడు గతంలో ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో 70కి పైగా చోరీ కేసుల్లో పాల్గొన్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి ఒక బైక్‌తో పాటు 185 గ్రాముల బంగారు ఆభరణాలు, 1750 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.25 లక్షలుగా అంచనా వేశారు. ఆత్రేయపురం పిఎస్ పరిధిలో జరిగిన చోరీ కేసులో కావూరు మూర్తిని శనివారం భీమవరం వద్ద అరెస్ట్ చేశారు. ఇతని వద్ద రూ.6 లక్షల విలువైన 49.8 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కొత్తపేట బ్యాంకు కాలనీలో తాళం వేసిన ఇంట్లోకి చొరబడి చోరీ పాల్పడిన నిందితుడిని కొత్తపేటలో పోలీసులు అరెస్ట్ చేశారు. అంబాజీపేట మండలం పుల్లేరుకుర్రును గంటి గౌతమ్ అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.4.5 లక్షల విలువగల 39 గ్రాముల బంగారం. స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులను అమలాపురం పట్టణ సిఐ పి.వీరబాబు ఆధ్వర్యంలో సిసిఎస్ అమలాపురం బృందం సమన్వయంతో ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. ఈ దర్యాప్తులో ఇన్‌స్పెక్టర్ గజేంద్రకుమార్, ఎస్ఐ ఎ.పరదేశి, ఎఎస్ఐ ఎ.బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్ల రాజు, రమణ, కానిస్టేబుళ్ల శ్రీను, సాయి, బి.ప్రసాద్, జి.ప్రసాద్, హరి, సుభాకర్, అర్జున్‌లను ఎస్పి అభినందించారు. వారికి రివార్డులను ప్రకటించారు.

వరకట్న వేధింపులపై ఫిర్యాదు

ప్రజాశక్తి -రామచంద్రపురం

వరకట్నం వేధింపులపై వివాహితురాలు ఫిర్యాదు మేరకు ఆదివారం ద్రాక్షారామం పోలీసులకు కేసు నమోదుచేశారు. వివరాలు ఇవి. ద్రాక్షారామంకు చెందిన పెయ్యల శిరీష తిరణంపేటకు చెందిన సత్యహర్షను 2024లో అన్నవరంలో కులాంతర వివాహం చేసుకుంది. వీరి ఒక పాప ఉంది. కొద్దికాలం తరువాత తన భర్త వరకట్నం కోసం వేధిస్తున్నాడని శిరీష చెప్పింది. తన మరిది, ఆడపడుచు తన భర్తకు ఇంకో వివాహం చేస్తామని చెబుతున్నారని, తనను దుర్భాషలాడుతూ ఇంట నుంచి గెంటివేశారని శిరీష తెలిపింది. మా అమ్మ ఇంటి వద్ద పెద్దల్లో సమక్షంలో మాట్లాడిన తరువాత నవంబర్ 23 నా భర్త ఇంటికి తిరణంపేట కాపురానికి వెళ్లానని బాధితురాలు తెలిపింది. అయితే అదే రోజు రాత్రి నా భర్త, మరిది, ఆడపడుచు నన్ను దుర్భాషలాడుతూ అదనపు ట్నం తెస్తేనే కాపురం చేస్తావని, లేకపోతే వెళ్లి పొమ్మన్నారని తెలిపింది. తన భర్త, మరిది, ఆడపడుచులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది దీనిపై ద్రాక్షారామ ఎస్ఐ ఎం.లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థికి పలువురి అభినందన

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు హైస్కూల్ విద్యార్థి కె.ప్రవీణ్ జిల్లా స్థాయిలో కెరీర్ ఎక్స్ పోలో రిటైల్ విభాగం లో ద్వితీయ బహుమతి సాధించారని హెచ్ఎం చిరంజీవి ఆదివారం తెలిపారు. అమలాపురంలో జరిగిన పోటీలలో విజేతకు డిఇఒ పి.నాగేశ్వరరావు, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, సిఎంఒ సుబ్రహ్మణ్యం, ఎపిఒ ఎంఎకె భీమారావుల చేతుల మీదుగా అవార్డు అందజేశారు. విజేత ప్రవీణ్ ను టీచర్ వై.మధు గైడ్ చేశారు. విజేత. ప్రవీణ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

ఉత్తమ ఫలితాలను సాధించడమే లక్ష్యం

ప్రజాశక్తి ముఖాముఖిలో జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఈ ఏడాది నిర్వహించబోయే 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో కాకినాడ జిల్లా ఉత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ అన్నారు. జిల్లాలో సుమారు 400 వరకూ హైస్కూల్స్ ఉండగా వీటిలో 256 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. మొత్తం వాటిలో 28,329 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారు. ఈ నేపథ్యంలో 10వ తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని డిఇఒ ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు.

ఎటువంటి లక్ష్యాన్ని పెట్టుకున్నారు ?

టెన్త్ పరీక్షల సమయం దగ్గర పడుతోంది. ఈ నేపథ్యంలో పదో తరగతిలో రాష్ట్రంలోనే టాప్ 5 స్థానాల్లో చోటు దక్కించుకునే లక్ష్యాన్ని తీసుకున్నాం. గతంలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన సందర్భాలున్నాయి. ఈసారి టాప్‌లో నిలపాలనేది ఈ విద్యాసంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్నాం.

ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి పర్యవేక్షణలో జిల్లా విద్యా శాఖ ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసింది. దీనిని ఇప్పటికే కొన్ని విభాగాల్లో అమలు చేస్తున్నాం. వంద రోజుల కార్యాచరణను సిద్ధం చేసి అమలు చేస్తున్నాం. నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా బోధనా సిబ్బందిని సమాయత్తం చేశాం. ప్రత్యేకంగా రోజువారీ బోధన పద్ధతులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై అనుసరించాల్సిన విధివిధానాలను ఇప్పటికే ప్రధానోపాధ్యాయులకు జారీ చేశాం. ఇప్పటికే ఆయా సబ్జెక్టుల సిలబస్‌ను పూర్తి చేయడం జరిగింది. సి, డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను కనబరిచి పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం.

ఎటువంటి ప్రణాళికలు అమలు చేస్తున్నారు ?

వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. గత ఏడాది జిల్లాలో 27,368 మంది పరీక్ష రాయగా, 22,508 మంది ఉత్తీర్ణత సాధించారు. 82.24 శాతంతో రాష్ట్రంలో 15వ స్థానంలో నిలిచాం. ఈ ఏడాది 104 కేంద్రాల్లో 28,329 మంది పరీక్షలు రాస్తారు. గతేడాది కంటే ఈసారి ఇంకా మెరుగైన ఫలితాలను సాధించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. డిసెంబరు నుంచి వంద రోజుల ప్రణాళిక పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

ఎలా అమలు చేస్తున్నారు ?

ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకూ, అలాగే మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు సబ్జెక్టుల వారీగా పునశ్చరణ తరగతులను నిర్వహిస్తున్నాం. ఆఖరి పీరియడ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు 20 మార్కులకు స్లిప్ టెస్టుల నిర్వహించి, వెంటనే మూల్యాంకనం చేస్తున్నాం. వచ్చిన మార్కులను లీప్ యాప్లో నమోదు చేస్తున్నారు. వాటిని తల్లిదండ్రులు సైతం పరిశీలించుకోవచ్చు. వాటి ఆధారంగా విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తున్నాం. మరింతగా రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 100 రోజులు ప్రణాళికను పక్కాగా అమలు చేస్తున్నాం. ప్రధానంగా సి, డి గ్రేడు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. రోజువారీ, వారాంతపు, నెలవారీ ద్వారా వారి సామర్థ్యాలను అంచనా వేసి మెరుగుపరిచేలా చర్యలు చేపడుతున్నాం.

ప్రత్యేక తరగతులు ఎలా జరుగుతున్నాయి ?

వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకూ రెమిడియల్ క్లాసులు నిర్వహిస్తున్నాం. తరువాత 9.15 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ నాలుగు సబ్జెక్టులు బోధిస్తున్నాం. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకూ ప్రతి రోజూ ఒక సబ్జెక్టులో పరీక్ష నిర్వహిస్తున్నాం. ఆ పరీక్షలో వచ్చిన మార్కులను ఆన్‌లైన్ చేసి, ఆ మార్కుల ఆధారంగా మరుసటి రోజు పునశ్చరణ తరగతులను నిర్వహిస్తున్నాం. శని, ఆదివారాలు, సెలవు దినాల్లో సైతం ఈ ప్రణాళిక అమలవుతుంది. జనవరిలో కేవలం భోగి, సంక్రాంతి, కనుమ పండగలు మూడు రోజులూ మినహా మిగిలిన అన్ని రోజులూ ఈ ప్రణాళిక యథాతథంగా అమలు చేస్తాం. విద్యార్థులు ఏయే సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, వారిలో భయాన్ని పోగొట్టి, ఆత్మవిశ్వాసం నింపేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

జిల్లా అమలాపురంలో జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో కపిలేశ్వరపురం మండలం నల్లూరు జెడ్పి ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న పిల్లి కళ్యాణి ప్రతిభ కనబరిచింది. ఈనెల 24న వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా మండలం తరఫున ఈ విద్యార్థిని పాల్గొంది. ఈ పోటీల్లో తెలుగు భాషలో వ్యాసరచన విభాగంలో జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో జరిగే వినియోగదారుల హక్కుల దినోత్సవం పోటీలకు ఎంపికయింది. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఈ విద్యార్థినికి రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారని పాఠశాల హెచ్ఎం సిహెచ్.రామలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం విద్యార్థిని కళ్యాణిని హెచ్ఎం రామలక్ష్మి, గైడ్ టీచర్ ఎం.సూర్యనారాయణ, ఎంఇఒ కె.తాతారావు, విజయకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

వినియోగదారుల సమస్యలపై సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా ఆదివారం లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో కిరాణా, వెండి, బంగారం వర్తకులు, కొనుగోలుదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ప్రతి వ్యాపారస్తుడు వినియోగదారులకు ఎటువంటి నష్టం కలుగకుండా వినియోగదారుల హక్కుల నియమ నిబంధనలు పాటించాలన్నారు. తూనికలు కొలతల్లో ఎటువంటి తేడాలు రాకూడదని, వినియోగదారులను ఎటువంటి మోసాలకు గురి చేయరాదని, ప్రతి దానికి బిల్లు ఇవ్వాలని, బంగారం వర్తకులు హాల్ మార్క్ ఉన్న వస్తువులనే అమ్మాలని, బంగారు వస్తువులకు బిల్లు విధిగా ఇవ్వాలని అన్నారు. వినియోగదారుల సంఘం అధ్యక్షులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు బి.సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ వినియోగదారులు మోసపోతే జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘ సభ్యులు ఎం.భాస్కరరావు, వి.శ్యామల, కెవివి.లక్ష్మి, వ్యాపారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కృష్ణమూర్తి సంస్మరణ సభ

ప్రజాశక్తి - అమలాపురం

మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ కృష్ణమూర్తి సంస్మరణ సభ ఆదివారం ముక్తేశ్వరం రోడ్డులో రాజ్ కృష్ణ ఎంటర్ ప్రైజస్ గోడౌన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన సమాధి వద్ద, ఆయన చిత్ర పటానికి కుటుంబ సభ్యులు, పలువురు రాజకీయ ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. మూడు సార్లు అమలాపురం పార్లమెంట్ సభ్యులు పని చేసి కోనసీమ అభివృద్ధికి బాటలు వేసిన నాయకుడన్నారు. ఆనాటి ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లను కోనసీమ కు తీసుకు వచ్చిన ఘనత కృష్ణమూర్తికే దక్కిందని అన్నారు. దళిత ప్రజల అభ్యున్నతికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఐడియాలజితో దళిత వేదం అనే గ్రంథాన్ని కృష్ణమూర్తి రచించారని నాయకులు తెలిపారు. ఆయనను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. త్వరలో ఆయన విగ్రహాన్ని అమలాపురంలో ఏర్పాటు చేయాలని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్య దర్శి డి.బి.లోక్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు అయితాబత్తుల బుచ్చిమహేశ్వరరావు, జివి.హర్షకుమార్, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎంఎల్ఎలు పాముల రాజేశ్వరి, కొండేటి చిట్టిబాబు, వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణుమూర్తి, వైసిపి నాయకులు, రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నక్కా బాలయోగి, అమలాపురం మాజీ అముడా ఛైర్మన్ గొల్లపల్లి డేవిడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభలో పాల్గొన్న ప్రముఖులు

రజక సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

కూటమి ప్రభుత్వం రజకుల సంక్షేమానికి చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డిఎల్ఎఫ్ ఫంక్షన్ హాలు నందు ఆదివారం రాష్ట్ర రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సి.సావిత్రి అధ్యక్షతన రజక ఆకాంక్ష సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ సుబ్బరాజు మాట్లాడుతూ బిసిల్లో అత్యంత వెనుకబడిన కులాలకు ప్రాతినిద్యం కల్పించి, చట్ట సభలకు తీసుకు వచ్చిన ఘనత టిడిపి దేనన్నారు. 50 ఏళ్లు నిండిన రజకులకు పెన్షన్ సౌకర్యం, జిఒ 27 ప్రకారం దోబీ ఘాట్లను రజకులకే కేటాయించడం, దోబీ పోస్టులను రజకులతోనే భర్తీ చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు రజకులు పుర విధులలో భారీ ర్యాలీ నిర్వహించి సభాస్థలికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, మాజీ శాసన మండలి ఉపసభాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎంఎల్‌సి దువ్వారపు రామారావులతో పాటు కూటమి నాయకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న యువ శెట్టిబలిజ సేవాసంస్థ సభ్యులు

దాతకు స్వామి వారి చిత్రపటాలు అందజేస్తున్న చక్రి

నిత్యావసరాలను అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

వైద్యం నిమిత్తం రూ.20 వేల సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

కిడ్నీ మార్పిడి కోసం బాధపడుతున్న యువకుడికి యువ శెట్టిబలిజ సేవా సంస్థ ఆర్థిక సాయం అందజేశారు. బిల్లకుర్రు శివారు శ్రీనివాసపురం గ్రామానికి చెందిన దూనబోయిన వెంకటేశ్వరావు రెండు కిడ్నీలు పూర్తిగా పాడైపోవడంతో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే పేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వరావు అత్యవసరంగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉందని, అందుకు సుమారు రూ.18 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు.. ఈ విషయం తెలుసుకున్న కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సేవా సంస్థ స్పందించి, వెంకటేశ్వరావు కుటుంబానికి రూ.20వేల సాయాన్ని అందించింది. యువ శెట్టి బలిజ సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ, మిగిలిన చికిత్స ఖర్చుల కోసం దాతలు ముందుకు వచ్చి ఆపన్నహస్తం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ముషిని వెంకటరమణ,సెక్రెటరీ దంగేటి సాయి, బొక్కా ప్రసాద్, శీలం కొండబాబు, కడలి పార్థసారథి, మామిడి శెట్టి బాలాజీ, జోగి మురళి, కముజు తాతాజీ, కముజు వర ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానంలో నిర్వహించే అన్నదాన ట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన నందూరి సందీప్ కిరణ్మయి దంపతులుచ వారి కుటుంబ సభ్యులు రూ.10,116, విజయవాడకు చెందిన మారగాని వేణు, శైలజ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.10,116 విరాళాలుగా ఆదివారం అందజేశారని సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి, దాతలకు ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ (చక్రి) శ్రీ స్వామివారి చిత్రపటాలను అందజేశారన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఎన్.కొత్తపల్లి పంచాయతీ రాఘవులపేటలో శనివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో మల్లాడి సూర్యనారాయణకు చెందిన తాటాకిల్లు దగ్ధమైంది. బాధిత కుటుంబాన్ని ఆదివారం ఎంఎల్ఎ పరామర్శించి నగదు, బియ్యం నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లాడి వెంకటరమణ, డిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ గుత్తుల శ్రీను, ఎంఆర్ఐ ఆర్.నాగూర్ మీరాసాహెబ్, నాయకులు పాల్గొన్నారు.

కొత్తపేట కవులకు సత్కారం

ప్రజాశక్తి - కొత్తపేట

అమలాపురంలో కళావేదిక నిర్వహించిన సమ్మేళనంలో కొత్తపేట కవులు కవితా గానం చేశారు. కళావేదిక ఎపి ప్రభుత్వం భాష, సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కొత్తపేటకు చెందిన కవి, ప్రియదర్శిని బాలవిహార్ హైస్కూల్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్రదేవ్, కవి, నటుడు, అధ్యాపకుడు పాత్రికేయుడు డాక్టర్ వివివిఎస్.సుబ్బారావు, కవి, ప్రభుత్వ ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కాజా మొహిద్దీన్ కవితా గానం చేశారు. కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ తదితరులు కొత్తపేట కవులను ఆదివారం ఘనంగా సత్కరించారు.

హైస్కూల్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - రామచంద్రపురం

వేగాయమ్మ పేటలో గల శ్రీ మహాలక్ష్మమ్మ హిందూ హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తాననిమంత్రి వాసంశెట్టి సుభాష్‌కు అన్నారు. హైస్కూల్ శిథిలావస్థకు చేరుకుందని, ఈ భవనం నిర్మించి సుమారు వంద సంవత్సరాలు కావస్తుందని దీనిని ఆధునీకరించాలని గ్రామస్తులు పూర్వ విద్యార్థులు ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు 2028లో హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన సన్నాహక సభకు మంత్రి సుభాష్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ కోరమండల్ సంస్థ సిఎస్ఆర్ నిధులు నుంచి హైస్కూల్ భవనాన్ని ఆధునీకీకరించి కొనసాగించేందుకు తన వంతు కషి చేస్తానన్నారు. ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటుకు సహకారం అందజేస్తానని సమావేశంలో మంత్రి హామీ ఇచ్చారు. గారపాటి విశ్వనాథం ఆధ్వర్యంలో సమావేశానికి హాజరైన మంత్రికి పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. ఇక్కడ జరిగిన సమావేశానికి వాడ్రేవు వెంకట్రావు అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచి అంబటి తుకారం పాల్గొన్న ఈసభలో హైస్కూల్ అభివృద్ధికి కొమరిన శ్రీహరి రూ.1లక్ష విరాళం ప్రకటించారు. ఆయనతోపాటు కుడుపూడి మోహన్ రావు రూ.1లక్ష, చాగంటి కుటుంబ సభ్యులు రూ.50 వేలు విరా ళం ప్రకటించారు. సమావేశంలో హైస్కూల్ స్థల దాత వాడ్రేవు సుందర్ రత్నాకర్ రావు, విస్సా ప్రగడ కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.



పల్లంరాజును అభినందిస్తున్న టిడిపి నేతలు

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్లంరాజు

ప్రజాశక్తి - అమలాపురం

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అమలాపురానికి చెందిన గంధం పల్లంరాజు ని నియమిస్తూ పార్టీ అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీని జిల్లాలో మరింత బలోపేతం చేయడం, క్షేత్ర స్థాయి కార్యకర్తలతో సమన్వయం పెంపొందించడం లక్ష్యంగా ఈ నియామకం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా గంధం పల్లంరాజుకు అమలాపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, జనసేన సీనియర్ నాయకులు నల్లా శ్రీధర్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, బిజెపి సీనియర్ నాయకులు మోకా వెంకట సుబ్బారావు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

CHANGE OF NAME

I, SOLLETI BHAGYALAKSHMI alias NERELLA BHAGYA LAKSHMI W/o NERELLA VENKATESWARLU Aged 41 Years Resident of Address: D.NO. 27-5-21,Buddhavarapu Vari Veedhi, Pedda Masjid Center, Kakinada. Do here by declered that I have changed my name From NERELLA BHAGYALAKSHMI(Old Name) to SOLLETI BHAGYA LAKSHMI (New Name) Hance here after all my documents records and correspondence will be Contined with my new name SOLLETI BHAGYA LAKSHMI For all Purpose vide affidivit Dt. 10.12.2025.

CHANGE OF MY NAME

My Old Name is Kanuboyina Dhanalakshmi. My New name and Changed Name is DHANALAKSHMI KANUBOYINA since today onwards Iam being called as DHANALAKSHMI KANUBOYINA

DHANALAKSHMI KANUBOYINA
D.No.59-5-22, Old Post Office Street, P&T Colony,
Rajamahendravaram-533105
E.G.Dt. Cell.9703732333

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, పినపళ్ళ గ్రామానికి చెందిన వక్కపట్ల వీరవెంకట సత్యనారాయణ S/o. ఆదియ్య అను నేను నాఆస్తి తాలూకు వివరములు గురించి ది.25-12-1991 న ఆలమూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో ద.నెం.2241/1991 రు గా రిజిష్టర్ అయివున్న డాక్యుమెంట్ మరియు ది.8-8-1990న ఆలమూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో ద.నెం.1052/1990 రు గా రిజిష్టర్ అయివున్న డాక్యుమెంట్, ఈ రెండింటిని ది.16-12-2025 తేదీన తీసుకొని పినపళ్ళ నుంచి కొత్తూరు సెంటర్‌కి జిరాక్స్ కోసం వెళ్ళే క్రమంలో మార్గమధ్యలో పడిపోయినవి. ఎంత ప్రయత్నించినా అవి దొరకలేదు. దొరికిన వారు క్రింది చిరునామాకు గాని, ఫోన్ నెంబర్‌కు గాని తెలియపరచవలసినదిగా కోరుచున్నాను.

వక్కపట్ల వీరవెంకట సత్యనారాయణ
S/o.ఆదియ్య, డోర్‌నెం.1-72, పినపళ్ళ,
ఆలమూరు మండలం, డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్.9849567313

బహిరంగ నోటీసు
మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
ఓ.ఎస్. 9/2016

బెవర సీతారాం ......వాది
మరియు
రెడ్డి గౌరి నాయుడు వగైరాలు ....ప్రతివాది
రాయితి రవి కుమార్, వయస్సు 44 సం॥లు, తండ్రి లేటు రాజారావు, నివాసము : కాంతి విద్యానికేతన్ స్కూలు ఏదురుగా, సర్పవరం, కాకినాడ రూరల్, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో వాది అయిన బెవర సీతారాం గారు పై నెంబరు దావాలో మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో రెడ్డి గౌరి నాయుడు వగైరాలపై ఓ.ఎస్.9/2016 నెంబరు గల దావాను దాఖలు చేసి తను దావా షెడ్యూల్ దాఖల ఆస్తులకు హక్కు దారుడు నని నిర్ధారణ వగైరా పరిహారములు కోరుతూ దాఖలు చేసి యున్నారు. సదరు దావా షెడ్యూల్ ఐటమ్స్ 1 టు 3 భూమిని మీరు పై నెంబరు దావా పెండింగ్ ఉంటుండగా తెలిసి ప్రతివాదులతో కుమ్మక్కై క్రయచీటి పొందియున్నందున మిమ్ములను 10వ ప్రతివాదిగా దావాలో చెర్చబడి యున్నారు. సదరు దావా **తే.08.01.2026ది** నాటికి వాయిదా అయి ఉన్నది. కావున పైన పేర్కొన్న దావాలో మీకు వాదన ఉన్న యెడల మీ వ్రాతమూలక స్టేట్మెంట్ వగైరాలు ఉన్న యెడల వాటితో సహా పై వాయిదా తేదిన, సదరు కోర్టులో వ్యక్తిగతముగా గాని లేదా తమ న్యాయవాది ద్వారా గాని హాజరై తమ వాదన మరియు లిఖితములను దాఖలు జేయవలసినదిగా మహారాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. పై చెప్పబడిన తేదిన హాజరు కాకుండ తప్పి పోయే యెడల మీ పరోక్షమందు పై వాద్యమును విమర్శ చేసి మహారాజశ్రీ కోర్టు వారు తీర్మానించడమగునని కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఎమ్. బెనర్జీ,
ఏడ్వోకేట్, బొబ్బిలి,
విజయనగరం జిల్లా,
సెల్ నెం.9440592366.

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.31/2025

Between:-
కర్రి సత్యనారాయణ రెడ్డి ...వాది
మరియు
అంసూరి శ్రీను మరియు వగైరాలు ...ప్రతివాదులు
2వ ప్రతివాది:- కొప్పిశెట్టి దుర్గాప్రసాద్ S/o. కృష్ణ, హిందు, వయస్సు 42సం॥లు, తాపిపని, రాజశేఖర్‌రెడ్డి స్టాట్యూ దగ్గర, గూడల మాచరరావు ఇల్లు (M.P.T.C) అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరిజిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో 2వ ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టువారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ, తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది.28-01-2026**వ సం॥కు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తెలిపిన తేదిన ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

జి.బుల్లిరెడ్డి
వాది తరపు అడ్వకేట్
అనపర్తి
అనపర్తి
ది.21-12-2025
సెల్.9348049999

వెబినార్‌తో బహుళ ప్రయోజనాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థుల్లో నూతన ఆలోచనా విధానాలు పెంపొందించడంతో పాటు, అంతర్ విషయ పరిశోధనలకు వెబినార్ బహుళ ప్రమోజనాలు ఉంటాయని ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ప్రభాకర్ సూచించారు. ఆదివారం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెబినార్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు, ప్రస్తుత సాంకేతిక ధోరణులపై అవగాహన కల్పిస్తూ 'మ్యాట్ ల్యాబ్ అండ్ క్రిప్టోగ్రఫి అప్లికేషన్స్ అక్రాస్ సైన్స్ అండ్ టెక్నాలజీ' అనే అంశంపై జాతీయ వెబినార్ నిర్వహించారు. గణిత శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ మరియు రసాయన శాస్త్ర విభాగాలపై వెబినార్లో దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి అధ్యాపకులు, పరిశోధ కులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సి.కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేశారు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1 డాక్టర్ పివి.కృష్ణాజీలతో పాటూ గణితశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, చంద్రశేఖరేంద్ర మహా విద్యాలయం కాంచీపురం, తమిళనాడు, డాక్టర్ తలారి సురేంద్ర సహాయ ప్రొఫెసర్, గణితశాస్త్ర విభాగం గీతం విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ లు ఉపన్యసించారు..మ్యాట్ ల్యాబ్ వినియోగం ద్వారా శాస్త్ర, సాంకేతిక రంగాలలో జరుగుతున్న ఆధునిక పరిశోధనలు, అలాగే డేటా భద్రతకు కీలకమైన క్రిప్టోగ్రఫీ అనువర్తనాలపై లోతైన విశ్లేషణ చేసి విద్యార్థుల్లో నూతన ఆలోచనా విధా నాన్ని పెంపొందించడమే కాకుండా, అంతర్‌విషయక పరిశోధనలకు వెబినార్ ఉపయోగకరంగా నిలిచిందని వక్తలు కొనియాడారు.

హర్షం వ్యక్తంచేస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు